"రహీం, కనబడ్డాడివాళ అబిడ్స్‌లో! ఎంత మారిపోయాడనుకున్నావ్! నేనయితే గుర్తే పట్టలేక పోయాను! అతనే పలకరించాడు

ఎంత జ్ఞాపకమో అతనికి! అందరినీ పేరుపేరునా అడిగాడు

నిన్ననో మొన్ననో జరిగినట్లుగా అప్పటి కబుర్లన్నీ చెప్పుకొచ్చాడు ఇంటికి రమ్మంటే 'ఎవరో ఆఫీసర్స్‌తో వచ్చాను. హోటల్లో దిగాం, రేపు తప్పకుండా వస్తా' నన్నాడు

'ఓయ్! గుర్తు రాలేదా? రహీం, అంటే తాజ్‌మహల్ రహీం'!

ఫుల్‌స్టాఫ్, కామాలు లేకుండా ఏకధాటీగా చెప్పుకుపోతున్న మా శ్రీవారు తలయెత్తి నా ముఖంలోకి చూశారు

చప్పున తలవూపాను జ్ఞాపకం వచ్చిందన్నట్లు

'వొట్టి ట్యూబ్ లైట్ బుర్ర! రేపు అతను వచ్చినప్పుడు గూడా ఇలాగే ముఖం పెట్టక పాపం చిన్నబుచ్చుకుంటాడు ఎంత గౌరవంగా, ఎంత ఆప్యాయంగా మాట్లాడాడని "

ఎంత హడావుడిగా మాట్లాడతారో భోజనమూ అంత హడావుడి గానే వుంటుంది ఈయనగారిది తినేది ఓ కూరనో పప్పో పచ్చడో కాబట్టదు భోజనం అయి చేతిమీద నీళ్ళు పోసుకుంటూనే షర్ట్ వేసుకున్నారు

ఇందాక వెళ్ళినప్పుడు ఏ ఇ కలవనే లేదు వెళుతున్నా తలుపు లేసుకో అంటూనే సైకిలెక్కేశారు

అలాగే నిలబడిపోయాను

తాజ్‌మహల్ రహీం!

తాజ్ చూడడానికి వెళ్ళినప్పుడు మావారికి అతనితో పరిచయం అయింది

తాజ్‌మహల్! ఎన్ని సంవత్సరాలయింది చూడడానికి వెళ్ళి!

మెరవులాటి ఆ సంఘటన!

ఆ వుద్వేగం! ఆ భావావేశం!

ఇవ్వాళ నాలుగున్నర పదులు దాటిన ఈ వయసులో కూడా ఆబెంగ, ఆవేదన, ఆర్తి, స్ఫురణకు తీసుకువచ్చి కొన్నిక్షణాలు నిలబెట్టగల, ఆసంఘటన, ఆ అనుభవం, ఆస్మృతి!

దాదాపు 26 సంవత్సరాల క్రితం

జుట్టంతా పల్చబడి, సగం నెరసిన తలతో వాలిపోయిన కళ్లతో అనుభవం నేర్పిన, నిదానమూ నిరాసక్తత నింపుకున్న ఈ సుజాతమ్మ స్థానంలో

ఉద్వేగమూ అవేశమూ, అమితమైన భావ తీవ్రతా, చురుకుదనమూ నింపుకున్న మెరవులాటి సుజాత వుండేది

మా ఆడపడుచు భర్తకు అతని ఆఫీసు ద్వారా, సంవత్సరాని కొక పాస్ వచ్చేది ఎక్కడైనా తిరిగి



## అధికారి ఆఖరి రోజు

అధికారి దర్పందర్పాతో
రోజూ ఆఫీసుకు వెళ్ళేవాడు
ఆఫీసు నుండి తిరిగి వచ్చేవాడు
ఆయన వెంట అనేకమంది మార్బలం
నడిచి వెళ్ళడం కద్దు
రానే వచ్చింది చివరి రోజు
అధికారి అన్నాడు
నేను రేపటి నుంచి ఆఫీసుకురాను
అదేమిటి? ఎందుకురారు
అరిచాయి అనేక గొంతులు
నా ఉద్యోగం సర్వీసు అయిపోయింది
అన్నాడు అధికారి
అని వెనుతిరిగి చూశాడు
అక్కడ ఎవరూ కానరాలేదు
అంతా నిశ్శబ్దం
ఒంటరి అయాడు మాజీ అదికారి

—ఎం ఎస్ ఎం

రావడానికి బార్యాబర్త లిద్దరికీ తిరగడం సరదానే కానీ వెంట వెంటనే పుట్టుకు వచ్చిన పిల్లలు మగపిల్లవాడికోసం పెంచుకుపోయిన మెంబర్సు నలుగురు కావడంతో ఆ నలుగురు పిల్లలతో ఆవిడ ఒంటరిగా సమర్థించుకోలేక మా అత్తగారిని సాయంగా తీసుకుపోతుండేవాళ్ళు

ఆ సంవత్సరం మాత్రం ఆవిడ ఆరోగ్యమూ అంతంతమాత్రంగావుండి నే రాలేనే తల్లీ అనేయడంతో పిల్లలులేని సింగిల్ ఫామిలీ అయిన మా దంపతులను ప్రయాణం కట్టించాడు ఆయన సెలవు గిలవూ అంటూ మావారు వెనుకాడుతూంటే నేను నిలవనీయలేదు

డిల్లీలో ముఖ్యమైనవి చూసి ఆగ్రా చేరాం!

ఆవేళ పూర్ణిమ పున్నమి వెన్నెలలో తాజ్ చూడాలని తక్కిన వాటిని వాయిదా వేసుకుని బోజనమూ విశ్రాంతీ అయినాక ఫ్రెష్‌గా తయారయి సాయంత్రం 5 గంటలకు టాంగాలు ఎక్కాం

మా ఆడపడుచు మావారి కంటె నాలుగేళ్ళు పెద్దది

మేమంటే కాస్త చనువెక్కువే

తమ్ముడూ మీ యావిడకు తాజ్ చూపించకురా! బొత్తిగా తట్టుకోలేదు ఇంత భావావేశం వున్న మనిషి తాజ్ చూసి మూర్ఛ పోతుందో బేర్ మంటుందో అని ఎగతాళి చేస్తూండేది తాజ్‌మహల్ చుట్టురా వున్న విశాలమైన ప్రాకార ద్వారం దగ్గర మేము దిగేసరికే సూర్యాస్తమయం అయిపోయింది

నాకు అంత దూరంనుంచీ స్థిరంగా తీవిగా తెల్లగా వెన్నెల ముద్దలాగా వున్న తాజ్ ని చూస్తూంటే అద్భుతంగా ఆనందంగా అనిపించింది

ఆ ఆవరణలో బాటకి రెండువేపులా రకరకాల షాపులు

అన్నిరకాల కోణాలలో తాజ్‌మహల్ ఫోటోల ఆల్బమ్స్! బట్టల షాపులు మెల్లిగా నడుస్తున్నారు వాళ్ళు నాకయితే ఎప్పుడెప్పుడు తాజ్ దగ్గరకి పోయి చూద్దామా అని తొందరగావుంది

అంత మెల్లిగాతాత్సారం చేసినవాళ్ళు తాజ్ ముందుకు వచ్చేసరికి గబగబా లోపలికి బయల్దేరారు వాళ్ళను అనుసరించక నేను మాత్రం తాజ్ వెనుక వేపుకి నడచ్చాను

వెనుక అంతా (డౌన్‌లో) విశాలంగా ఆవరించివున్న యమునానది

అమసక మసక వెలుతురులో సన్నగావీస్తూన్న చల్ల గాలుల మధ్య పాలరాతి బెంచీల మీద కూర్చుంటే ఉన్నతంగా గంబీరంగా నిలబడిన తాజ్ ఒక ప్రక్క వేగంగా పరిగెత్తుతూన్న యమునానది ఒక ప్రక్క

ఎవేవో సందేశాలు తెలుపుకుంటూన్నాయా అనిపిస్తూంది ఇట్టే జన సమ్మర్థం లేని ఆ ప్రదేశంలో మంద మందంగా సాగుతూన్న గానం యమునలోంచి!

నది మీద ఓ చిన్న పడవ మెల్లగా సాగి పోతూంది గెడవేస్తూ పాడుతూన్నాడు అతను ఏదో దేశీయమైన పల్లెపదం

అర్థం తెలియని ఆ జానపద గీతం సంధ్య వేళ ఆ మసగ మసగ చీకట్ల మద్య నిశ్శబ్దమైన ఆ పరిసరాలలో ఆర్తిగా బెంగగా మనసును కదలించి వేస్తూంది

యాంత్రికంగా పడుతున్నాయి అడుగులు తాజ్ ముందరికి వచ్చి లోపలికి దోవతీసే మెట్లమీద కాలు పెట్టాను మావారు వగైరాలు అప్పుడే చూడడం అయిపోయి బయటకు వచ్చేస్తున్నారు

అరె! నువ్వింకా ఇక్కడే వున్నావా? పద పద వెళ్లి చూసిరా అని తొందర చేసింది మా ఆడబడుచు

గబగబా లోపలకు నడిచాను విశాలమైన హాలు అద్దాల కిటికీలలోంచి యమునను చూస్తూ వెన్ను జలదరించేలా చల్లగా మంచు కక్కుతున్నట్టున్న పాలరాతి గోడలను చేతితో తాకుతూ ముందుకు సాగుతూన్నాను

ఇంత మహత్తరమైన కళాసృష్టి చేయించిన షాజహాన్ నిర్మష్టమైన ప్రేమ ఆ ఇద్దరి అనురాగ జీవితం ఇవేవి నా మనసుకు తాకడం లేదు మాటి మాటికీ ముంతాజ్ గుర్తు వస్తూంది నాకు

ఇంత అనురాగవంతమైన సౌభాగ్యవంతమైన జీవితాన్నీ ఈ ఆనందాన్నీ అనుబవించనీయక నిర్దాక్షిణ్యంగా బలవంతంగా తనను లాక్కు పోతూన్న మృత్యుదేవతకు బలి అయిపోతూన్న ముంతాజ్‌బేగం దుఃఖమూ క్షోభ బెంగ బయమూ నాకు క్షణ క్షణమూ మనసుకు తాకుతూన్నాయి

చుట్టూ వ్యాపించిన మసక చీకట్లు గోడల్లోంచి చెప్పలేనంత చల్లదనం గుండెల్లో ఏదో బెంగ

మెల్లగా పాలరాతి సమాదులను సమీపించాను

సమాదుల చుట్టూ నడుస్తూ చేతితో తాకాను

గడ్డ కట్టిన మృత్యువులా కరడుకట్టిన దుఃఖంలా మంచు ముద్దలావున్న ఆ సమాదులను ముట్టుకునేసరికి గుండె జల్లుమన్నది

గుండెలోనించి దుఃఖం తరుము కొస్తూంది గొంతు నరాలు తెగిపోయేలా నొప్పిపుడుతున్నాయి

వెక్కి వెక్కి ఏడుస్తున్నారు ఎవరో!

నాకు కొంచెం ముందర ఎవరో ముఖానికి చేయి అడ్డం పెట్టుకుని ఎడుస్తున్నారు ఆ ఏడుపు మిగిలివున్న నా శక్తిని పూర్తిగా హరించేసింది

నో! ప్లీజ్! వద్దు! ఎందుకు? ఏడవ వద్దు! ఇలా చూడు

ఏమన్నానో ఎమంటున్నానో నాకే తెలియదు నా చేయి అతని తలమీద వేశాను నా కళ్ళ వెంబడి నీళ్ళు కారిపోతూన్నాయి

అతను తల నా బుజం మిద ఆన్చాడు

మమ్మీ! మమ్మీ! మా మమ్మీ ఇలాగే పోయింది!

అతను ఏడుస్తూనే వున్నాడు

నాకు వొళ్ళు తెలిసింది ఏదో సెంటు పరిమళం అతని వొంటిమీదనుంచీ! వొత్తయిన అతని జుట్టు నా చెంపలకు తగులూంది నా బుజంమీద గుండెలమీద అతని కన్నీళ్ల తడి

ఎంత హఠాత్తుగా జరిగిందో అంత హఠాత్తుగా నా నుంచీ దూరం జరిగాడు అతను గబగబ నడుస్తూ వెళ్లిపోయాడు

నన్ను నేను తమాయించుకుని ముఖమూ కళ్ళూ తుడుచుకుని బయటపడేసరికి మా వాళ్ళు విసుక్కోడానికి ప్రారంబదశలో వున్నట్టున్నారు కొంచెం పైకి వచ్చిన చంద్రుడు తాజ్‌ను వెన్నెల స్నానం చేయించడానికి సిద్ధపడుతున్నట్టున్నాడు

మా వదిన ఏదో సరసమాడబోయింది నన్నూ నా కళ్లనూ చూచి డోన్ట్ డిస్టర్బ్ హర్ మెల్లగా మందలించాడాయన

ఓదార్పుగా నా బుజంమీద చేయివేసి నా చేయి అందుకున్నారు మా వారు

నలతగా వున్న పిల్లలూ మేమూ పూర్తిగా అలసిపోయాం

మర్నాడు అరకొరగా ఆగ్రాలో ముఖ్యమైనవి చూశామనిపించి ఆ రాత్రికే ట్రైన్‌కి తయా తయారవుతున్నాం మా ఆడపడుచు బర్త బెడ్డింగ్ చుడుతున్నాడు ఆవిడ పిల్లల్ని తయారు

చేస్తూంటే నేను పెట్టిలు సర్దుతున్నాను

హడావుడిగా ఎవర్నో తీసుకుని వచ్చారు మావారు

బావా! మన తెలుగు వాళ్ళు దొరికారు ఇతనిది మన కృష్ణా జిల్లానే తాజ్‌మహల్ చూడడానికి ఫ్రెండ్స్‌తో వచ్చాడట! అవునూ నీ పేరు ఏమిటోయ్?

అబ్దుల్ రహీం అండీ

యాదాలాపంగా తలయెత్తిన నేను ఉలిక్కిపడ్డాను

మసక మసక చీకట్ల మధ్య కళ్ళ నీళ్ళ తడిలో నేను గుర్తించ లేదనుకున్న ముఖం అతడు స్ఫుటమైన ముక్కూ ముఖం! వొత్తైన జుట్టు దృఢమైన విగ్రహం!

చటుక్కున తల తిప్పేసుకున్నాడు అతను

ట్రైన్ ఎక్కిందాకా మావారు అతన్ని వదలి పెట్టలేదు అతను వెళ్ళాక చెప్పుకొచ్చారు మావారు

అతని తల్లి ఈ మధ్యనే పోయిందట ఆ బాధతో చదువు మానేసి ఇలా వూళ్ళమీద తిరుగుతున్నాడట!

తాజ్ చూస్తూన్నంతసేపూ చెప్పలేనంత ఏడుపువచ్చిందట అతనికి!

మమ్మీ! మమ్మీ! ఇలాగే పోయింది!

అతని కంఠం ఆ కన్నీళ్ళు ఆ జుట్టు తగిలిన స్పర్శ

నా గుండెల్లో సుళ్ళు తిరుగుతూనే వున్నాయి రూపుకట్టని ఆవేదన ఆరాటం!

మళ్ళీ అతన్ని చూడవలసిన అవసరం నాకు రాలేదు

కానీ కానీ తాజ్ ప్రస్తావన జ్ఞాపకం వచ్చినప్పుడల్లా అతను జ్ఞాపకం వచ్చేవాడు ఆ కళ్ళ నీళ్ళ తడి! ఆ గొంతులో దుఃఖం!

వయసు తిరిగి రక్తం పలచబడి పోయి ఆ

# అవధి లేని ప్రతి అనుభూతికి

వుద్వేగమూ ఆవేశమూ తగ్గిపోయినా తాజ్ నన్ను వదలలేదు అనుభూతికిరాని ఆ స్మృతి నన్ను వీడి పోలేదు

★ ★ ★ ★ ★ ★

ఇదుగో సుజాతా! నేను వొచ్చేటప్పుడు స్వీటేదయినా పట్టుకొస్తాగానీ నువ్వేం అనవసరంగా హడావుడి పడకు కాస్త ఇల్లు నీట్‌గా వుంచి టీ అదీ చూడు

హడావుడి పడొద్దంటూనే ఎప్పుడూ ఏదో ఒక హడావుడి కల్పించుకోవడం మా వారి అలవాటు

టిఫిన్‌చేసి టీ డికాక్షన్ తీసిపెట్టి హాల్లో కుర్చీలో కూర్చున్నాను

ఇన్ని ఏళ్ళ తర్వాత అతన్ని చూడడం నేను ఎందుకని దీన్ని సాదారణ విషయంగా తీసుకోలేకపోతున్నాను ఏమిటి నా బలహీనత?

అయిదు సంవత్సరాలు నిండని పెద్దబాబు కాన్వెంటు స్కూల్లో చేర్చిననాడు తొలి సారిగా మమ్మీ అని ఎలిస్తే అదే జలదరింపు అదే జ్ఞాపకం ఎన్నిసార్లో ఎన్ని సందర్భాల్లోనో అతను గుర్తుకు వచ్చాడు ముగ్గురు పిల్లల తల్లినయి వృద్ధాప్యపు అంచులలో వున్న ఈ మనసు అట్టడగు పొరల మాటున అతని ఆర్ద్రమైన జ్ఞాపకం తడి ఆరనేలేదు అనా?

నేను స్త్రీని గాంభీర్యమూ నిండుతనమూ మనసును దాచుకోగల శక్తి దృఢత్వమూ వున్నదాన్ని

ఇదేమిటి ఇంత సెంటిమెంటల్‌గా అయి పోతున్నాను? అని నవ్వు వచ్చింది

రావోయ్ ఇదే మా గృహరాజము 30 ఏళ్ళు సర్వీస్ చేసి మిగుల్చుకున్న ఆస్తి ఇదుగో మా శ్రీమతి వ్చ్చ గుర్తుపట్టలేవులే అప్పటికీ ఇప్పటికీ బాగా మారిపోయిందిలే

కుర్చీలోంచి లేస్తూనే తలయెత్తి చూచాను అతను రహీం కళ్ళు నా వైపే పరిశీలనగా చూస్తున్నాయి నా కనులలో ఏదో వెతుక్కుంటున్నట్లు

అది నా బావం మాత్రమేనేమో చప్పున తల తిప్పేసుకున్నాను

ఏం మారిపోలేదండీ అప్పటికీ ఇప్పటికీ ఒక్కలాగానే ఉన్నారు అన్నాడు

ఏవిటీ ఒక్కలానే వుందా సన్నగా చలాకీగా ఎంత స్మార్ట్‌గా వుండేదని

బావుందండీ వయసు పెరుగుతుంటే పెద్దతనం వచ్చేసెయ్యదేవిటండీ నన్ను చూడండీ తలంతా తెల్లగా నెరిసిపోయి మా మనవళ్ళకి పొద్దస్తమానం ఒకటే ఆట నల్ల వెంట్రుకలు నా తలలో ఎన్నున్నాయో లెక్కపెడతామని ఎమండీ మీరు చెప్పండి నేను గుర్తు పట్టలేనంతగా మారిపోలేదా?

రహీం ఫ్రీగా మాట్లాడుతున్నాడు మా వారూ కబుర్లకి పెట్టింది పేరు

రిటైరైనా సోమరిగా వుండకుండా కంట్రాక్టులు చేయడం చాల మంచి పని చేస్తున్నారు అన్నాడు రహీం మా ఎల్లలెవర్నీ (ఇక్కడ లేకపోవడం వల్ల) చూడలేకపోయినందుకు చాలా నొచ్చుకున్నాడు

నా ఆరోగ్యం పిల్లల చదువులూ ఇళ్ళు కట్టడంలో లావాదేవీలూ ఒకటేమిటి? వాళ్ళిద్దరి మధ్య సంబాషణ అనర్గళంగా దొర్లిపోతూంది

నడవాలో కుర్చీ వేసుకుని వాళ్ళ మాటలు వింటూ కూర్చున్నాను

తెల్లగా పండిపోయిన తల బారీ అయిన విగ్రహం కొట్టవచ్చినట్లు కనబడే ముక్కు రహీం మా వారికంటే 5 6 ఏళ్ళు పెద్దవాడిలా కనపడుతున్నాడు బెదురుగా బయంగా తలవంచుకుని తిరిగిన ఆనాటి రహీంకి ఇతనికీ ఎంత తేడా అనుకున్నాను


టిఫినూ కాఫీ అయిపోయినా వాళ్ళ కబుర్లు పూర్తి కాలేదు టెలిఫోన్ మ్రోగి వాళ్ళను కాస్త నిలబెట్టింది కబుర్లనుంచీ మావారు ఫోన్ అందు కునిమాట్లాడారు

ఎ ఇ ఫోన్ చేశాడు మళ్ళీ వెళ్ళిపోతాడట జస్ట్ ఒక్క పావు గంటలో వచ్చేస్తాను రహీం ఏమను కోకు

మరి నేను వెళ్ళొస్తానండీ లేచి నిలబడ్డాడు అతను

నో నో ఇవాళ సాయంత్రందాకా నిన్ను వదిలిపెట్టేది లేదు చాలా త్వరగా వచ్చేస్తాను సుజాతా! రహీంని వెళ్ళనివ్వకు చాలా మాట్లాడాలి త్వరగావచ్చేస్తాలే చెబుతూనే వాకిలి దాటారు

చాలా మంచివారండీ నిన్న అయితే నన్ను



కదలనీయ్యట్లేధనుకోండి' అన్నాడు రహీం

కొన్ని క్షణాల నిశ్శబ్దం తర్వాత నన్ను గుర్తుపట్టారాండి? అడిగాడు రహీం ఆ ప్రశ్న సూటిగా దూసుకు వచ్చిన ప్రశ్న నేను భయపడినదెందుకో ఇప్పుడర్థమయింది నాకు

ఎవరో పిచ్చివాడు అనుకుని నవ్వుకొని వుంటారు కదండీ

చప్పున తలెత్తి లేదు లేదు నేనలా ఎప్పుడూ అనుకోలేదు అన్నాను అదే చూపు జాలిగా దీనంగా చూస్తున్న అతని కళ్లల్లోకి నా మాటలకు మెరిసిన ఆశ ఆనందం

నిజంగా మీరు నిజంగానే అంటున్నారా ఆ మాట? కొన్ని వందలసార్లు నాలో నేను అడిగి చూచుకున్నాను ఎన్నిసార్లో మిమ్మల్ని చూడాలని మళ్లీ భయం ఎదురు ఆవేళ ఆ దు ఖంలో

రహీం లేచి కిటికీ దగ్గరకు వెళ్లి నిలబడ్డాడు

'అమ్మా నాన్నా ఎంతో అన్యోన్యంగా వుండేవాళ్లు నా కంటికి ఈ ప్రపంచం అంతటిలో నూ ప్రేమమూర్తులు అనిపించేది మమ్మీకి నేనంటే అంతులేని ప్రేమ కష్టం అంటే బాధ అంటే ఎలా వుంటుందో తెలీకుండా పెరిగాను కొద్ది రోజుల జబ్బుతో మమ్మీ పోయింది నాకు లోకమే శూన్యమైపోయింది డాడీ ఎన్ని చెప్పినా ఏం చేసినా నేను తేరుకోలేకపోయాను డబ్బు చేతిలో పెట్టి బలవంతాన స్నేహితులతో టూర్‌కి పంపారు

ఎందుకో బోట్ చూసేసరికి ఆపుకోలేని ఏడుపు వచ్చింది

మమ్మీ పోయాక ఆడవాళ్లు అంత దగ్గరగా ఆదరించినవాళ్లు ఎవ్వరూ లేరు మాకు ఆ వేళ మీ ఓదార్పుకు

సారీ! మిమ్మల్ని సిగ్గుపడేట్లు చేయాలని చెప్పడంలేదు

ఆ తర్వాత ఇల్లూ చదువూ పట్టకుండా ఎక్కడ పడితే అక్కడ తిరిగాను డాడీ కనీసం నాకు పెళ్లయినా చేస్తే కుదుటపడతానని ప్రయత్నించాడు నేను ఒప్పుకోలేదు

ఎవగని నా మనస్సు మమ్మీ చుట్టూ అల్లుకున్న మనసు మీ ఓదార్పు ఆ ఆప్యాయత అదొక అనుభూతిగా ఆడవాళ్లంతా మమ్మీలా మీలా అనిపించేది అదొక అయోమయం అవస్థ

డాడీ నన్ను ఎంతవరకు అర్థం చేసుకున్నారో తెలీదు కానీ మా దగ్గరి బంధువుల అమ్మాయి కొంచెం లేమిలో వున్న కుటుంబంలో నుంచీ తీసుకువచ్చాడు

రహీం చెప్పడం ఆపి నా వైపు చూశాడు నేను తలవంచుకొని కుర్చీ టేబిల్ ముందుకు జరుపుతూ ఉండిపోయాను

రహీం మళ్లీ చెప్పడం ప్రారంభించాడు.

మమ్మీ తర్వాత మీ తర్వాత నన్ను నా తల మీద చెయ్యి వేసి ఆదరించి ఊరడించింది ఆ అమ్మాయే ఆత్మకూ అమ్మాయికీ భేదా తెలిపి నన్ను మనిషిని

## న్యూటన్స్ లా

చెట్టు కాయ
భూమ్మీద పడ్డందుకు
భూమికి
ఆకర్షణ శక్తుందని చెప్పిన న్యూటన్
ఆ కాయ దర
భూమి నుండి
ఆకాశంలో కెళ్తుందని వూహిస్తే
అంత తొందరగా ఆ సిద్ధాంతాన్ని
ఆయన మనకిచ్చేవాడు కాదేమో!

**— అడిగోపుల వెంకటరత్నమ్**

## అవధి లేని ప్రతి అనుభూతికి

చేసి లోకజ్ఞానం నేర్పింది ఆ అమ్మాయే నాకు భార్య కూడా అయింది లోకాన్నీ నన్నూ అర్థం చేసుకునేకొద్దీ తప్పు పని చేశాననే బిడియమూ సిగ్గూ స్థానే మిమ్మల్ని ఒక్కసారి చూడాలనే కోరిక మరీ మరీ అనిపించేది కానీ కానీ కనీసం మీరు నాకంటే 10 ఏళ్లు పెద్ద అయినా బాగుండిపోయేది బావాల కంటే బావ్యాభ్యంతరాలనే లోకం ఎక్కువ గుర్తిస్తుందని తెలిసే కొద్దీ ఆ కోరి కను అణిచేసుకుంటూ వచ్చాను

రహీం తాపీగా వచ్చి కుర్చీలో కూర్చున్నాడు

ఇప్పుడు హాయిగా ఉందండీ తలంతా నెరిసిపోయింది కదా? వయసుకు మించి ముసలివాడినయి పోయాను రెండు సార్లు తాతను గూడా అయ్యాను అందుకే మీ ముందర ఇంత ధైర్యంగా మాట్లాడగలుగుతున్నాను ఆనాడు ఒక్కసారి మిమ్మల్ని చూడాలనీ మీతో మాట్లాడాలనీ ఎన్నెన్నో అనుకునీ మీరుండే హొటల్ వెతికి మీవారితో పరిచయం చేసుకున్నాను కాని తలయెత్తి మిమ్మల్ని చూడడానికే నాకు ధైర్యం చాలలేదు

'ఇప్పుడు చూశారా' ఏదో ఒక రోజున ఇలా మీ ముందు నిలబడి ఇదంతా చెప్పగలుగుతానని నేను అనుకోలేదు జీవితంలో ఇంకొక్క కోరిక మిగిలి పోయింది

మీరేమీ అనుకోకపోతే –

'కంగారుగా రహీం వంక చూశాను

అతని కళ్ళు నిర్మలంగా స్వచ్ఛంగా సూటిగా నా వంకే చూస్తున్నాయి ఆ ముఖంలో కళ్లలో మనిషిలో ఎక్కడా తొట్రుపాటు భయమూ సంకోచం గానీ లేవు నా జవాబు కోసం ఎదురు చూస్తున్న అతనికి చెప్పండి అని మాత్రం అనగలిగాను

మీ కభ్యంతరం లేకపోతే ఒక్కసారి మీ పాదాలు పట్టుకుని నమస్కారం చేస్తాను మేడమ్!

నా కళ్ల వెంబడి గిర్రున నీళ్లు తిరిగినయ్

నేను చేయలేనిది అతను చేశాడు నేను చెప్పలేనిది అతను చెప్పగులుగుతున్నాడు అవధి లేని ఒక అనుభూతిని అనుభవంలోకి తెచ్చుకుని చెదరగొట్టుకోకుండా ఒక భావంగా రూపు కట్టుకుని పదిలపరచుకున్నాడు

దీంట్లో నేనూ రహీంల ప్రస్తావన కనబడడంలేదు అతను రూపు కట్టుకుని పదిలపరచుకున్న ఒక ఆర్ద్ర భావానికి ఈ పాదాభివందనం ఒక బాహ్యమైన తృప్తి కాబోలు

నా కంటే రెండు అడుగుల ఎత్తున వున్న రహీం భారీగా గంభీరంగా కనపడే రహీం వంగి రెండు చేతులతో నా పాదాలు ముట్టుకుని నమస్కారం చేశాడు

నేను కళ్ళు తుడుచుకున్నాను

ఇవాళ నాకు చాలా సంతోషంగా వుంది మేడమ్ ఎన్నాళ్ల నుంచో నా మనసులో వున్న కోరిక ఇది

మేడమ్ అనకు రహీం బొత్తిగా బాగాలేదు నాకు అన్నాను

రహీం కళ్లలో నీటి పొర.

నాకు మమ్మీ అనే అనాలనున్నా బొత్తిగా బాగుండదు కదండీ చూడండీ మీకంటే నేనెంత పొడుగ్గావున్నానో? అన్నాడు రహీం

మీ మహమ్మదీయులంతా బాగా దృఢంగా ఉంటారు కదా రహీం? అడిగాను

మా అబ్బాయి వుంటాడు పొట్టి, అన్నట్టు మా బీబీకి మిమ్మల్ని చూపించాలండీ ఒకసారి

ఈ ఏరియాలో వున్నావంటే మా వారు నిన్ను ఒ పట్టాన వదిలిపెట్టరులే' అన్నాను నవ్వుతూ

రహీం టైమ్ చూసుకున్నాడు అబ్బో, చాలా సేపయిపోయిందండి ఇంకా ఆయన రాలేదు

వస్తూనే వుంటారులే ఈ పాటికి, నువ్వున్నావని త్వర త్వరగానే తెముల్చుకుని వస్తారు ఇంకొకసారి టీ తెస్తాను 'ఉండు' అంటూ వంట గదిలోపలకి వచ్చాను

రహీం టేబిల్ మీది టేప్ రికార్డు ఆన్ చేసినట్టున్నాడు. 'అవధి లేని ప్రతి అనుభూతికి ఆత్మానందమె పరమార్థం' అంటూ పాట వినపడుతూంది.

దాన్ని అధిగమిస్తూ గలగలమంటూ వాకిట్లోంచి మా వారి సైకిల్ బెల్ మ్రోత వినవచ్చింది త్వర త్వరగా టీ కలపడం ప్రారంభించాను □